ఈ రెండు డిగ్రీల్లో ఏది చెల్లుబాటవుతుంది?

కాకతీయ యూనివర్సిటీలో ఒకటి, వేరే రాష్ట్రంలో మరోటి– రెండు రెగ్యులర్ డిగ్రీలను (బీఎస్సీ, బీ2సీ) ఒకేసారి 2008–2011 వ్యవధిలో పూర్తిచేశాను. రెండిట్లో ఏది చెల్లుబాటవుతుంది?

- దుర్వ బిల్లా

■ సాధారణంగా ఎవరైనా రెండు డిగ్రీలు ఒకే సమయంలో చేస్తే, అందులో కచ్చితంగా ఒకటి దూరవిద్య/ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా చేసి ఉంటారు. కానీ, మీరు రెండు రెగ్యులర్ డిగ్రీలను ఒకే సమయంలో, రెండు వేర్వేరు రాష్ట్రాలనుంచి చేశారు. ఇది ఎలా సాధ్యం అయింది? ఈ రెండు డిగ్రీల్లో మీరు ఏ డిగ్రీని రెగ్యులర్‌గా కాలేజీకి వెళ్ళి, నిర్దేశిత హాజరుతో పూర్తిచేశారు? ఒకే సమయంలో రెండు డిగ్రీలు, రెండు రాష్ట్రాల్లో చేసినట్లు మీరు దరఖాస్తులో రాస్తే, ఆ విషయం మీ ఉద్యోగావకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అందుకని మీరు నిజాయతీగా చేసిన డిగ్రీతో మాత్రమే ఉద్యోగ ప్రయత్నాలు చేయండి. రెండో డిగ్రీ విషయం పూర్తిగా మర్చిపోండి. ఇటీవల యూజీసీ జారీ చేసిన నిబంధనల ప్రకారం రెండు రెగ్యులర్ డిగ్రీలను ఒకే సమయంలో చేసే అవకాశం ఉంది. కానీ మీరు డిగ్రీలు చదువుతున్న రెండు కళాశాలల పని సమయాలు వేర్వేరుగా ఉండాలి. రెండు కళాశాలల్లో కూడా నిర్దేశిత హాజరు శాతం కచ్చితంగా ఉండాలి. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులూ రాకుండా ఉండాలంటే, యూజీసీ నిబంధనలను పాటిస్తూ మీ ఉద్యోగ ప్రయత్నాలు/ఉన్నత విద్యను కొనసాగించండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

పోస్టు గ్రాడ్యుయేట్లకు పదివేల స్కాలర్‌షిప్పులు

యూజీ కోర్సుల్లో ప్రతిభావంతులను ఉన్నత చదువుల దిశగా ప్రోత్సహించడానికి విశ్వవిద్యాలయాల నిధుల సంఘం (యూజీసీ) ఏటా జాతీయ పీజీ స్కాలర్‌షిప్పులు అందిస్తోంది. యూజీలో సాధించిన మార్కుల మెరిట్‌తో వీటికి ఎంపిక చేస్తారు. ప్రస్తుతం పీజీ ప్రథమ సంవత్సరం కోర్సులు చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. దీని కింద ప్రతి నెలా రూ. 15,000 చొప్పున రెండేళ్లపాటు చెల్లిస్తారు.

దేశ అభివృద్ధిలో ఉన్నత విద్య పాత్ర చాలా కీలకం. ఈ విభాగాన్ని పటిష్ఠ పరచినప్పుడే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధ్యమవుతుంది.

అయితే అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతోన్న దేశాలతో పోల్చుకుంటే భారత్‌లో ఉన్నత విద్య చదివేవాళ్ల సంఖ్య చాలా తక్కువ. దీన్ని అధిగమించడానికి ప్రతిభావంతులైన యువతను డిగ్రీ నుంచి పీజీ దిశగా అడుగులేయించాలి. దీనికోసం వాళ్లను ప్రోత్సహించాలి. అందులో భాగంగానే 'నేషనల్ స్కాలర్‌షిప్ ఫర్ పోస్టు గ్రాడ్యుయేట్ స్టడీస్'ని యూజీసీ ప్రారంభించింది. డిగ్రీ స్థాయిలో వివిధ కోర్సుల్లో మెరిట్ మార్కులు పొందినవారికి ఈ ప్రోత్సాహం వర్తిస్తుంది. ఈ స్కాలర్‌షిప్ వ్యవధి రెండేళ్లు. రెగ్యులర్ విధానంలో దేశంలో పీజీ ప్రథమ సంవత్సరం చదువుతున్నవారికి వీటిని అందిస్తారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించి, వాళ్లు పీజీలో రాణించేలా చేయడమే దీని ముఖ్య లక్ష్యం.

అర్హతలివీ...

విద్యార్థులు రెగ్యులర్ విధానంలో యూజీ చదివి, మెరిట్ మార్కులు పొంది ఉండాలి. డీమ్డ్ సంస్థలు, ప్రైవేటు విశ్వవిద్యాలయాలు, అటానమస్ సంస్థల్లో చదివినవారూ అర్హులే. అలాగే విద్యార్థులు ఏదైనా యూనివర్సిటీ లేదా పీజీ కాలేజీలో ప్రథమ సంవత్సరం కోర్సులో చేరి ఉండాలి. దూరవిద్య, ఆన్‌లైన్, పార్ట్ టైం కోర్సుల్లో చదివినవాళ్లు దీనికి అనర్హులు. వయసు 30 ఏళ్లకు మించరాదు. లైఫ్ సైన్సెస్, ఫిజికల్ సైన్సెస్, కెమికల్ సైన్సెస్, ఎర్త్ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, కామర్స్, లాంగ్వేజెస్ వీటిలో ఏ కోర్సైనా యూజీలో చదివి మెరిట్ పొందినవారు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ఎన్ని.. ఎన్నాళ్లు?

మొత్తం పదివేల స్కాలర్‌షిప్పులు ఉన్నాయి. వీటిలో 30 శాతం మహిళలకు కేటాయించారు. మిగిలినవాటిలో సగం ఆర్ట్స్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, లా, మేనేజ్‌మెంట్ విద్యార్థులకు దక్కుతాయి. మిగతా సగం సైన్స్, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, మెడికల్, టెక్నికల్, అగ్రికల్చర్, ఫారెస్ట్రీ చదువుతున్నవారికి చెందుతాయి. వీటి వ్యవధి రెండేళ్లు. నెలకు రూ.15,000 చొప్పున ఏడాదిలో పది నెలల పాటు చెల్లిస్తారు. ప్రథమ సంవత్సరంలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు మాత్రమే రెండో సంవత్సరం ప్రోత్సాహం కొనసాగిస్తారు.

నియమాలు

- విదేశాల్లో పీజీ చదివేవారికి అవకాశం లేదు.
- ఇతర స్కాలర్‌షిప్పులు పొందినవారే వీటికి అర్హులు. వేరే ఏవైనా పొందినట్లైతే, వాటిని వదులుకుంటేనే ఈ ఉపకార వేతనం దక్కుతుంది.
- పీజీ ప్రథమ సంవత్సరంలో నిర్దేశిత మార్కులు సాధిస్తేనే ద్వితీయ సంవత్సరం స్కాలర్‌షిప్పు వర్తిస్తుంది.

దరఖాస్తులకు చివరి తేదీ: డిసెంబరు 31.
వెబ్‌సైట్: https://scholarships.gov.in/

ఉద్యోగ నియామకాలకు నిర్వహించే రాత పరీక్షతో అకడమిక్ పరిజ్ఞానాన్ని తెలుసుకుంటారు కాబట్టి.. బృందచర్చ, ఇంటర్వ్యూల్లో దానికి ప్రాధాన్యం తక్కువే. వీటిలో అభ్యర్థుల తీరు, వారు విభిన్న పరిస్థితులకు ఎలా స్పందిస్తున్నారో పరిశీలిస్తారు. అందులో మెరుగైన ప్రదర్శన చేసినవారికే అవకాశాలు లభిస్తాయి. కొలువు కొట్టటంలో వైఫల్యం చెందుతోన్న ఎక్కువమంది అభ్యర్థుల్లో ఉమ్మడిగా ఉండే లోపాలూ, వాటిని అధిగమించే మెలకువలూ తెలుసుకుందామా?

అద్భుత అస్త్రం.. ఆత్మవిశ్వాసం!

సుమతి తెలివైన విద్యార్థిని. పది నుంచి పీజీ దాకా డిస్టింక్షన్. సుగుణకు పీజీ వరకు ప్రథమ శ్రేణి మార్కులున్నాయి. వీళ్లిద్దరూ చిన్నప్పటి నుంచీ కలిసే చదువుకున్నారు. కార్పొరేట్ సంస్థ నియామక పరీక్షను ఇద్దరూ రాసి, అర్హత పొందారు. ఎంపికలో తర్వాత దశ.. బృంద చర్చ, ముఖాముఖిలోనూ పాల్గొన్నారు. ఫలితాల జాబితాలో అనూహ్యంగా సుమతి పేరు లేకుండా సుగుణ పేరుంది. ఏం జరిగి ఉంటుంది?

సుమతి లాంటి ఉద్యోగార్థుల్లో.. అకడమిక్ పరిజ్ఞానం, అవసరమైన స్కిల్స్ రెండూ బాగా ఉంటాయి. కానీ గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూలకు వచ్చేసరికి తడబడుతుంటారు. అవకాశాలు అందిపుచ్చుకోవడంలో విఫలమవడానికి ప్రధాన కారణాల్లో ముఖ్యమైంది.. వారిలో ఆత్మవిశ్వాసం లోపించడమే.

ఏం మాట్లాడితే ఏమవుతుందోననే జంకు, భయం కొందరిదైతే, ఇంటర్వ్యూ అంటేనే ఒత్తిడికి గురై బెదిరిపోయేవాళ్లు ఇంకొందరు. సరైన సమాధానం తెలిసినప్పటికీ అది అవునో, కాదో అనే సందేహం, చొరవ తీసుకోవడంలో మీమాంస, ఆందోళన... తదితర కారణాలతో వీరంతా ఆఖరి అంకంలో వెనుదిరగాల్సివస్తోంది. ఉద్యోగానికి కావాల్సిన అన్ని యోగ్యతలూ ఉన్నప్పటికీ ఆత్మవిశ్వాసం లోపించడంతో విఫలమవుతున్నారు. ఇంటర్వ్యూ చేసేవారి విశ్వాసాన్ని కోల్పోతున్నారు. ఫలితంగా ఉద్యోగ సాధనలో వెనుకబడుతున్నారు.

సామర్థ్యాన్ని అస్త్రంగా మార్చుకుని, వందశాతం ఉపయోగిస్తేనే ఫలితమొస్తుంది. చాలామంది విషయంలో పరిజ్ఞానం ఉన్నప్పటికీ ప్రభావం తంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోలేకపోవడం వల్ల విజయం దూరమవుతోంది. దీంతో విషయపరంగా కాస్త వెనుకబడినప్పటికీ, ఆత్మవిశ్వాసం సమృద్ధిగా ఉన్నవాళ్లు వీరికి దక్కాల్సిన అవకాశాలు సొంతం చేసుకుంటున్నారు. కారణాలు విశ్లేషించుకోకుండా.. ఎంపిక విధానంలోనే లోపం ఉందని సమర్థించుకునేవాళ్లూ ఎక్కువే. చేసిన తప్పులు, అలా ఎందుకు జరుగుతోందో తెలుసుకుంటే, తర్వాత ప్రయత్నాల్లో విజయం సాధించడానికి మార్గం సులువవుతుంది.

నమ్మకం ఉంటేనే..

యద్భావం తద్భవతి. మనం ఆశించిన ఫలితమే మనకు దక్కుతుంది. నా వల్ల కాదు అనుకుంటే దాని ఫలితమూ అలాగే ఉంటుంది. నేను సాధిస్తాను.. సాధించగలను.. విజయం పొందగలను.. అనే నమ్మకంతో ముందడుగేస్తే విజయానికి దగ్గర పుతాం. ఎవరిని వాళ్లు నమ్మలేనప్పుడు ఇతరులు ఆ వ్యక్తులను నమ్మ తారని ఆశించడం వ్యర్థమే.

పోల్చుకోవడం

ఎక్కువమంది ఇతరులతో పోల్చుకుంటారు. వాళ్ల దగ్గర ఉన్నదాన్ని చూసి, తమ వద్ద లేదని బాధ పడతారు. దీంతో ఒత్తిడికి గురవుతారు. ఆత్మవిశ్వాసం మీద దాని ప్రభావం పడుతుంది. అందువల్ల ఎవరితోనూ పోలిక వద్దు. మీ లక్ష్యం దిశగా అడుగులేయండి. నిన్నటి మిమ్మల్ని, ఈ రోజు మీతో బేరీజు వేసుకోండి. ఇతరుల సంగతి అనవసరమని భావించండి. మీరేం చేస్తున్నారు, ఏం చేయాలనుకుంటున్నారో తెలుసుకుని ఆ దిశలో ముందుకు కదలండి. వేరెవరి దగ్గరో ఉన్నది మీకు సొంతం కాదు. ఒకవేళ అది మీకు అవసరమైనదైతే ప్రయత్నం చేస్తే తప్పక మీ సొంతమవుతుందని గ్రహించండి. పోల్చుకుంటే సమయం వృథాతోపాటు మీపై మీరే నమ్మకం కోల్పోవచ్చు.

వాస్తవికతకు దగ్గరగా..

మీరు ఏర్పరచుకున్న లక్ష్యాలు వాస్తవికతకు అనుగుణంగా ఉండాలి. పెద్ద లక్ష్యాన్ని పెట్టుకోవడం...దాన్ని అందుకోవడం అద్భుతమే. అయితే భారీ లక్ష్యాలు పెట్టుకుని వాటిని చేరుకోలేకపోతే నిరాశ చెందుతారు. దాని ప్రభావం తర్వాత పెట్టుకునే లక్ష్యాలపైనా పడుతుంది. అందువల్ల లక్ష్యాన్ని చిన్న భాగాలుగా విభజించుకోండి. ఒక్కో దానికి సరిపడా గడువు నిర్ణయించుకోండి. ఇలా చేయడం వల్ల సులువుగా ఒకదాని తర్వాత మరొకటి పూర్తిచేయడానికి అవకాశం కలుగుతుంది. వాస్తవికతకు అనుగుణంగా చిన్నచిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని అధిగమిస్తే మీపై మీకు నమ్మకం పెరుగుతుంది. దీంతో పెద్ద లక్ష్యాలను చేరుకోవడం సులువవుతుంది.

ప్రతికూలంగా..

కొంతమంది వాళ్లకు సంబంధించి ప్రతి విషయాన్నీ విమర్శనాత్మక ధోరణిలో చూస్తారు, వారిపై వాళ్లే ప్రతికూలంగా ఆలోచిస్తారు. దీంతో నియంత్రణ కోల్పోతారు. మాతో ఏమీ సాధ్యం కాదు అనే పరిస్థితికి చేరుకుంటారు. ఫలితంగా ఆత్మవిశ్వాసం ఆవిరవుతుంది. అందువల్ల మిమ్మల్ని మీరు ప్రేమించడాన్ని మొదలు పెట్టండి. మీపై మీకు నమ్మకం కలిగేలా వ్యవహరించండి.

భయాలతో యుద్ధం..

భయమే అత్యంత క్రూరమైన శత్రువు. అది విశ్వాసాన్ని దెబ్బకొట్టి, నిస్సహాయుల్ని చేస్తుంది. లక్ష్యాలను చేరుకోకుండా వెనుక్కి లాగుతుంది. భయాల నుంచి దూరంగా పారిపోకుండా వాటితో యుద్ధం చేయాలి. భయానికి కారణాలు తెలుసుకుని, ప్రయత్నం ద్వారా అధిగమించాలి. ప్రతికూల ఆలోచనలకు అవకాశం ఇస్తే నెమ్మదిగా మన బుర్రంతా వాటితోనే నిండిపోతుంది. కాబట్టి వాటిని అక్కడితో ఆపి సానుకూలంగా ఆలోచించండి. దీనివల్ల ఆత్మవిశ్వాసం పెరగడమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుంది. మీపై మీకు నమ్మకం పెరుగుతుంది.

ఇవి పాటించండి!

- సానుకూలంగా మాట్లాడేవాళ్లతో ఒక సమూహంగా ఏర్పడండి. దీనివల్ల ఆత్మవిశ్వాసం మెరుగవుతుంది. ప్రతికూలంగా మాట్లాడేవారికి దూరంగా ఉండండి.
- గతంలో మీకు ఎదురైన ప్రతికూల ఫలితాలను గుర్తుతెచ్చుని బాధ పడకుండా వాటిని వీలైనంత త్వరగా మర్చిపోండి. గత వైఫల్యాల ప్రభావం లేకుండా చూసుకోవడం ముఖ్యం.
- మీకంటూ ఓ ప్రత్యేక సమయాన్ని కేటాయించుకోండి. ఈ సమయంలో నిష్పాక్షికంగా మిమ్మల్ని మీరు బేరీజు వేసుకోండి. ఎక్కడ వెనుకబడుతున్నారు, అందుకు కారణాలు ఏమిటి, అధిగమించడానికి ఎలాంటి ప్రయత్నం చేస్తున్నారు, చేసుకోవాల్సిన మార్పులు ఏమైనా ఉన్నాయా.. వీటిని విశ్లేషించుకోవాలి. అందరికంటే ఎక్కువగా మీ గురించి మీకే బాగా తెలుస్తుందని గుర్తించుకోండి.
- ప్రతి ఒక్కరూ ఏదో ఒక అంశం లేదా విభాగంలో ఇతరుల కంటే మెరుగ్గా ఉంటారు. మీరు ఎందులో సమర్థులో తెలుసుకోండి. అందులో మరింత పట్టుకోసం కృషిచేయండి.
- మనసుకు నచ్చిన పనినే చేయడం వల్ల నమ్మకం పెరుగుతుంది. ప్రతికూల ఆలోచనలు రావు. అందువల్ల మీ లక్ష్యాలు ఎప్పుడూ మీ ఇష్టానికి అనుగుణంగా ఉండాలి. ఏమాత్రం ఇష్టంలేనివాటిని కర్తవ్యంగా భావించినప్పుడు విఫలమవ్వడమే కాకుండా, మీపై మీకు నమ్మకం పోతుంది. దాని ప్రభావం మిగిలిన అన్నింటిపైనా పడుతుంది.
- ఆత్మవిశ్వాసం తగ్గడానికి కారణాలు తెలుసుకోండి. ఇంగ్లిష్‌లో ధారాళంగా మాట్లాడలేకపోవడం మీ సమస్య అయితే ఆ భాషను నేర్చుకోవడానికి కొంత సమయం కేటాయించండి. ఆ విషయంలో మీకంటే మెరుగైన వ్యక్తుల సహాయం తీసుకోండి. ఇలా ప్రతి సమస్యను అధిగమించడానికి ఉండే పరిష్కారాలు తెలుసుకుని ఆచరించండి.

సమర్థతపై నమ్మకం

స్వశక్తిపై పూర్తి నమ్మకం ఉన్నవాళ్లే ఏదైనా సాధించగలరు. దేన్నైనా సాధించాలంటే పూర్తిస్థాయిల్లో మీ శక్తియుక్తులు, సామర్థ్యాన్ని ప్రదర్శించడం ముఖ్యం. మీపై మీకు నమ్మకం ఉండడం వల్ల సంతోషంగా ఉండటంతోపాటు ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది.

మీకోసం మీరు

మీపై మీరే పెట్టుబడి పెట్టుకోవాలి. అంటే ఉన్న సమయాన్ని మీకోసం మీరు వెచ్చించుకోవాలి. వీలైతే అదనపు సమయాన్నీ కేటాయించాలి. ఏదైనా అంశంలో ప్రావీణ్యం లేకపోతే అందులో అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి. కృషి ద్వారా సమర్థత, సమర్థతతో ఆత్మవిశ్వాసం మెరుగవుతాయి. ఫలితంగా లక్ష్యానికి మార్గం సుగమమవుతుంది.

ఆ దిగులొద్దు..

నన్ను ఎవరూ పట్టించుకోవడం లేదు అనుకునే వాళ్లు ఇతరులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లే. ఎవరి పనులతో వాళ్లు తీరిక లేకుండా ఉంటారు. ఒకరిని ఇంకొకరు పట్టించుకోవడం అన్ని సందర్భాల్లోనూ వీలుపడదు. మీరు కూడా ప్రతిసారీ వేరేవాళ్లను పట్టించుకోవడం లేదు కదా. కాబట్టి ఇతరుల స్పందన కోసం చూడకుండా చేసే పనిని మాత్రమే మీరు ప్రేమించండి. మీ ఆలోచనలకు గుర్తింపు, గౌరవం దక్కడం లేదని దిగులు చెందకండి.

గతం నుంచి ప్రేరణ

ఇప్పటిదాకా మీరు సాధించిన విజయాలు, అందుకు లభించిన ప్రశంసలు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. వాటి నుంచి ప్రేరణ పొందండి. కొత్త లక్ష్యం దిశగా సానుకూలంగా ముందుకు వెళ్లండి. మరికొంచెం కష్టపడితే తప్పకుండా విజయం సాధిస్తాను అనే విశ్వాసంతో ప్రయత్నం దిశగా అడుగులేయాలి. ఒకవేళ గతంలో విఫలం చెందితే అందుకు కారణాలు తెలుసుకుని, లోపాలు అధిగమించండి. ఆ ఓటమిని మరిచిపోండి.

జ్ఞానమే ఆయుధం

ప్రతికూల ధోరణి తగ్గించుకుని, జ్ఞానం పెంచుకోవడానికి అధ్యయనంపై దృష్టి సారించండి. విస్తృతంగా చదవడం వల్ల కొత్త విషయాలు తెలుసుకోవచ్చు, అవగాహన సామర్థ్యం మెరుగుపడుతుంది. ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి జ్ఞానానికి మించిన ఆయుధం లేదు. ఎంత ఎక్కువ పరిజ్ఞానం ఉంటే అంత మొత్తంలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది. నలుగురిలోనూ ప్రత్యేక గుర్తింపూ దక్కుతుంది.

ఆత్మవిశ్వాసం లోపిస్తే ఎంత ప్రతిభ ఉన్నప్పటికీ అది వెలుగులోకి రాదు. అదే సమృద్ధిగా ఉంటే అవసరమైనంత ప్రతిభ లేకపోయినప్పటికీ విజయాన్ని అందుకోవచ్చని తెలుసుకోండి!

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

తిరుపతి స్విమ్స్‌లో ఫ్యాకల్టీ

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) 100 ఫ్యాకల్టీ సభ్యుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
ప్రొఫెసర్లు: (ఫోరెన్సిక్ మెడిసిన్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ఆప్తల్మాలజీ, సైకియాట్రీ): 4
అసోసియేట్ ప్రొఫెసర్లు : 20
అసిస్టెంట్ ప్రొఫెసర్లు : 76
అర్హతలు: సంబంధిత విభాగాల్లో ఎండీ లేదా ఎంఎస్ లేదా డీఎన్‌బీ చేసి ఉండాలి. నిర్ణీత అనుభవం కూడా ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 15-11-2023
వెబ్‌సైట్: https://svimstpt.ap.nic.in/

హైదరాబాద్ ఎంఎస్ ఎంఈ టూల్ రూమ్‌లో..

భారత ప్రభుత్వ ఆధ్వర్యంలోని సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఫర్ టూల్ డిజైన్ (సీఐటీడీ), హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ టూల్ రూమ్‌లో ఒప్పంద ప్రాతిపదికన 6 ఖాళీల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. రాత పరీక్ష లేదు. ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
హార్డ్‌వేర్, నెట్‌వర్కింగ్ ఇంజినీర్– 02
డిజిటల్ మార్కెటింగ్ ఆఫీసర్ – 01
టూల్ డిజైన్ ట్రైనర్ – 02
వర్చువల్ రియాలిటీ (వీఆర్) ట్రైనర్ – 01
ఇంటర్వ్యూ తేదీ: 28-10-2023
వెబ్‌సైట్: https://www.citdindia.org/

ప్రవేశాలు

కిట్టూరు రాణి చెన్నమ్మ సైనిక్ స్కూల్లో..

కర్ణాటక రాష్ట్రం కిట్టూరులోని కిట్టూరు రాణి చెన్నమ్మ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గాళ్స్ 2024-25 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి అడ్మిషన్లకు బాలికల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఇందుకోసం ఆల్ ఇండియా ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తోంది.
అర్హతలు: అయిదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. జూన్ 1, 2012 నుంచి మే 31, 2014 మధ్యలో (రెండు తేదీలను కలిపి) జన్మించి ఉండాలి.
అడ్మిషన్ విధానం: జాతీయ స్థాయిలో రాత పరీక్ష ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. అందులో అర్హత పొందినవారికి ఇంటర్వ్యూ, ఫిజికల్ టెస్ట్, మెడికల్ టెస్టులుంటాయి.
పరీక్ష తేదీ: 28 జనవరి, 2024. పెన్ను, పేపర్ (ఆఫ్ లైన్) పద్ధతిలో పరీక్ష ఉంటుంది. ఇంగ్లిష్, కన్నడ భాషల్లో నిర్వహిస్తారు.
పరీక్ష కేంద్రాలు: కిట్టూరు, విజయపుర్, బెంగళూరు, కలబుర్గి (కర్ణాటక)
పరీక్ష ఫీజు: సాధారణ అభ్యర్థులకు రూ. 2000. ఎస్సీ ఎస్టీలకు (కర్ణాటకలో నివసిస్తున్న వారికి మాత్రమే) రూ. 1600 .
దరఖాస్తు: ఆన్‌లైన్లో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తు ప్రక్రియ: 30, అక్టోబరు 2023న ప్రారంభమవుతుంది.
దరఖాస్తుకు చివరి తేదీ: 15 డిసెంబరు, 2023.
వెబ్‌సైట్: www.kittursainikschool.org

విశాఖపట్నంలో

మార్కెటింగ్ అండ్ మార్కెట్ అనలిటిక్స్

సంస్థ: గోప్రయాణ్
స్టైపెండ్: నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 25
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, లింక్డ్‌ఇన్ మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/4aae06

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: డిజిటల్ వర్డ్ ఆఫ్ మౌత్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 27
అర్హతలు: కాపీ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, ఎస్ఈఓ, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/739513

ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ క్వాలిటీ సర్టిఫికేషన్

సంస్థ: గ్రాబ్‌టెక్ ఇన్‌ఫోమేటిక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 27

త్వరలో ఇంటర్నషిప్‌లు

విజయవాడలో

యూఐ అండ్ యూఎక్స్ డిజైన్

సంస్థ: ఫిట్‌పియో టెక్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 27
అర్హతలు: అడోబ్ క్రియేటివ్ సూట్, ఫిగ్మా, ప్రోటోటైపింగ్, వైర్ ఫ్రేమింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/81447c

గుంటూరు, విజయవాడల్లో

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్

సంస్థ: వ్యాహృతి ఐటీ సొల్యూషన్స్ అండ్ సర్వీసెస్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 25
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, యూఐ నైపుణ్యాలు
☛ internshala.com/i/719477

విజయవాడలో

మార్కెటింగ్ అండ్ సేల్స్

సంస్థ: ఎస్‌ఎస్‌ఎస్ ఇన్‌ఫోటెక్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: అక్టోబరు 25
అర్హతలు: మార్కెటింగ్, సేల్స్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్ ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/bffcf3